ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1951 సం॥ జూలై 8-వ తేదీ, ఆదివారము

42

ఏళ్తయిన పర్వతాన్ని అధిరోహించి, అందు చిరకాలమున్న క్రీడమన్న లోయలలోకి తొంగిచూస్తే పిన్న చిరిత్రే మైన మనిషిని కలుసుకోండి! అనూహ్యం అలోయలలోకి ఉరికిన ప్రాణం తీసిన కోలాలనిపించుచుండు. ఉపకరిస్తా ప్రవేశించుచూనున్న జలప్రాంత ప్రక్క నిల్చిన తిక్కనపుట్టినా బాగానే వాడవచ్చు వనుకున్నాడు.

ట్రస్టులూ యస్ భగ్నకర్తా స్వరాన్ని వినకుండా కనకగిత్తిం చు కొన్నాడు. సైనికుల కందరకూ కనిపించినా లాగ ఒక పెద్దగుట్టమీద కెక్కించాడు. అనుదినమూ నిల్చిన పర్తి ఆకేంగా అనుకునేవాడు, మంచుకు మూసుకు పొయ్యిన చేరులాగే కంజ్జ చేస్తూ నిల్ బడ్డాడు.

ఇక వారికి చావుబ్రతుకుల ఆలోచనలేదు. దరం లిరచాలి దరం, మిత్ర తిల పంక్తులను మంచుకు దొగిరిపో తున్నదో! సుర్రాలు పెరుకులు పిల్ల సంఖ్యలో పెల కుంటి పోతున్నారు. మానవప్రాణాలకి గల బలవదేమేయో గ్రహించలేని, అజ్ఞానియిన శాటుర కం పరిత్రకొనుడు యెవడేనా యీ దృశ్యాన్ని పర్శించుంటే, శైలాల్ పెర్కిట్ మైనా సేలు కి గోలి చిత్ర పోగాయిన్ని పెనవేసు. అంతేకన్నా ఈవ కాలక్రమాన్నుంటా కిల్పిన పంచలు కనక సల్పబడ్డాయి. పిల్పిన పేలాడినూన ప్రాణాల్ని మృత్యువు నుం ఖంలోకి కెగురగొట్టుచు ఉరికిరుచున్న అట్టర్ట్రస్టు ఫిగర్తూర్ అనే ఒక్క అదనికే మూర్తిర్తిరంగల అన్ని వేలమంది మానవులు అలా మాతిమరిపోతూనే ప్రాణాలను కాపాడినా. అవునుకుని. చరిత్రకారుల దృష్టికి రాజాలా రాలే లా బసకో, పామాన్ సైనికి లా లా (ప్రజలూపక్కన్ జీలనుతలాడు. ఏలుబడివంకు డైనా, చరిత్రకారుడైనా బయలుజరి మానవజాతి పుట్టిన దగ్గరనుంచి చేటి వరకూ రాజులూ, నాయకులూ అనే పేర, పిశాచ్చల మొండిపాడి మూర్ఖ త్వానికి, దేవుడు కొత్తిలు యెన్నెన్నో బలిగూడ పేసి చూచిన్నే, యిప్పట్టికి చేళ పోయినా మంచు మంచుగా అర్థ పంచ్రాకారంలో కూచుండి చక్క నాలుగు పోయిందో! అవ్వ

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ జూలై 15-వ తేదీ, ఆదివారము

యావద్భారత పోటీలో బహుమతి పొందిన ఆరవ కథ

తల్లిప్రాణం

కథకులు: శ్రీ ఈశ్వర్ పెట్లీకర్

(గత వారం తరువాయి)

ఉత్తరం అందటంతోనే పెద్ద కొడుకు ఉన్నవాత్రు ఉన్నట్టు రెక్కలుగట్టుకుని గ్రామంలో ఊడిపడ్డాడు. చకచకా మేజిస్ట్రేటు దగ్గిరనుంచి 'పెర్మిట్' కూడా సంపాదించాడు. ఇంకొక వారంరోజులకల్లా ఆసుపత్రికి బయలుదేరటానికి నిర్ణయించుకున్నారు. మంగూను ఆసుపత్రిలో పోలీసీ కొడుకు చేతులు కడిగేసుకోవటానికి ప్రయత్నించుతున్నాడన్న సంగతి అమృతి బాయికి అర్థమైపోయింది. మేజిస్ట్రేటు అనుమతి సంపాదించటానికీ ఆసుపత్రి డాక్టర్ల అనుమతి సంపాదించటానికీ తనకున్న పలుకుబడినంతా వినియోగించి తుణాలమీద సంపాదించాడు. మంగూను వేసవని వచ్చే దాకా ఆసుపత్రిలో చేర్చకుండావుంటే బాగుండు ననుకున్నది. కాని ఆ మాట కొడుకుతో చెప్పటానికి ధైర్యం లేకపోయింది. ఈ పర్మిట్లూ యివీ సంపాదించటానికి యిన్నిరోజులు తిరిగాడంటే, అతను యెంత తంటాలు పడితే యిన్నిరోజుల సెలవు దొరికివుంటుంది. ఈ వ్యవహారాన్నంతా తాను మళ్లీ మొదటికి తెస్తే యెంతేనా విసుక్కుంటాడు.

ఆ రాత్రి తెల్లవార్లూ అమృతబాయికి కంటిమీద కునుకు బట్టలేదు—ఉదయం పక్కమీదినుంచి లేవగానే, మంగూవెంట తాను బయలుదేర వద్దనుకుంది. అలా డాక్టర్ల చేతుల్లో వదిలేసి తాను ఒంటరిగా తిరిగిరాలేనని భయపడ్డది. మళ్లా కొంచెం ఆలోచించుకుని మనసు మార్చుకుంది. ఆసుపత్రి యెలా వుంటుందో ఒకసారి కళ్లతో చూసివస్తే నేగాని మనశ్శాంతి వుండదనుకున్నది. తానుకూడా ప్రయాణమై బయలుదేరింది.

తీరా యింట్లోనుంచి పాదం బయట పెట్టేవేళకు కడుపు భగేలుమన్నది. కొత్త పరికిణ్ణీ, కొత్త జాకెట్టూ తొడుక్కుని మంగూ యెంతో అందంగా కనబడుచుంటోంది. అమాయకంగా తల్లి వంకచూసి ఒక చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వు చూసి అమృతబాయి గుండె రెండు వెక్కలుగా పగిలి [illegible] పశువైనా, కట్టు [illegible] తూడదీసి మరో యజమానుడికి తోలితున్నామంటే, [illegible] వెంటనే గ్రహించి, [illegible]! అని బాధగా అనుకుంటుంది. మంగూకు ఆమాత్రం, పశువుకు వుండే తెలివి లేటలుకూడా లేవని అనుకుని కళవళించి పోయింది. వీదిసమ్మంలో కుప్పగా కూలిపోయింది. 'ఈపిచ్చి దానికి లోకంలో యెవ్వరూ 'నా' అనేదెక్కు లేదు—ఇప్పుడు తల్లి కూడా విడిచేస్తోంది' అని అమృతబాయి హృదయం లోలోపల క్షోభిల్లిపోతోంది.

తల్లిస్థితి చూసి కొడుకు కూడా చాలా బాధపడ్డాడు. రైలుకు వేళ మించిపోతోంది. బండికి కట్టిన యెడ్లు కాళ్లు గుదులుబట్టి వాటిపాదాలు అవే తొక్కుకుంటున్నయ్. కొడుకు తడబడుతున్న పాదాలతో నెమ్మదిగా బండిదగ్గిరికి నడిచి, 'వేళ మించిపోతోందమ్మా!—బయలు దేరాలి' అని గొణిగేసి, జేబురుమాలతో కళ్లనీళ్లు తుడిచేసుకున్నాడు.

ఇరుగుపొరుగు అమ్మలక్కలు వచ్చి మంగూను తీసుకువెళ్లి బండిలో యెక్కించారు. మరికొంతమంది వచ్చి అమృతబాయికి ధైర్యం చెప్పి, చేయి బట్టుకు లేవదీశారు. ఆ తల్లి, లోపల వున్న బాధంతా- ఒక్కసారి పొగ్గు కొచ్చి ఆవుర్ను బిగ్గిరిగా యేడిచేసి, బండి దగ్గిరికి నడిచింది. నలుగురు ఆడవాళ్లూ పట్టుకుని ఆవిణ్ణు నెమ్మదిగా బండిలోకి యెక్కించారు.

రైలు ఎక్కిన తరువాత, పెట్టెలో వున్న ప్రయాణీకులు, మంగూ వెర్రితనాన్ని పురస్కరించుకుని ప్రసంగం మొదలు బెట్టారు.

'పాపం! బిడ్డ యెంతో ఆరోగ్యంగానూ బలంగానూ వుంది. ఆసుపత్రిలో చేరిస్తే నెలదిరిగేసరికల్లా, యిలా పుల్లయి వూరుకుంటుంది. అక్కడవున్న వాళ్లు యేదో వేళకంత తిండి తెచ్చి పారేసి పోతారేగాని తిన్నారో, లేదో ఎవరు పట్టించుకుంటారు?'

'మావూరు ముసలిదిఒకతె ఆస్పత్రిలో జేరి యిప్పటికి నాలుగు సంవత్సరాలైంది. ఇప్పటికీ అదే స్థితిలో వుంది. పాపం మావూరి వాళ్లు యెవళ్లు వెళ్లినా యింటికి తీసుకు వెళ్లమని గగ్గోలుగా యేడిచి 'కాళ్లావేళ్లా పడుతుండటం- ఆ ముసల్ది అంత గోల చెడుతున్నా, కొడుకులు పట్టించుకోనే పట్టించుకోరు—వట్టి దున్నపోతు మనుషుల్లే'

'అల్లాంటి కొడుకుల్ని కన్నదానికంటే గొడ్రాలు చాలాసయం'

'కొడుకుల్ది యేముందమ్మా!—అంతా కోడళ్లలో వుంది. ఎంతేసేపూ వాళ్ల దిరీసు లేమిటో వాళ్ల ముస్తాబు లేవిటో వాళ్లు చూసుకో వలసిందేగాని, ముసలమ్మని తీసుకొచ్చి యింట్లో డెబ్బు ఖర్చు చెయ్యటం వాళ్లకెక్కడ గిడుతుంది?'

'పాపం ఈపిల్లకు తల్లిలేదు కాబోలు'

ఈ మాటవిని అమృతబాయికి గుండె చీరుకున్నట్టయింది. రెండు కళ్లవంటా నీళ్లు తిరిగాయి. గొంతు పిసుక్కుపోతున్నట్టనిపించింది. ఆతల్లి నిస్గతో తలవంచు కోవటం చూసి, చుట్టూ వున్న వాళ్ళు ఆవిడే మంగూతల్లి అని గ్రహించారు.

'అదేవిటమ్మా! నువ్వు వుండి కూడా బిడ్డనుఆసుపత్రిలో చేర్చట మేవిఁ గతి. కన్నతల్లికి నీకే బరువైతే, ఇక డాక్టర్లనూ నర్సులనూ అనవలసిన పనేవిటికో?' అనేసింది ఒక యిల్లాలు.

ఈమాటలు విన్నతర్వాత, తనకుగా తాను ఒక్కతేవుండి, కొడుక్కు కోపం వస్తుందనే బాధలేక పోయినట్టయితే అమృతబాయి తిరుగు బండిలో బయలుదేరి మళ్లీ యింటికి చక్కా వచ్చేసేది. కాని యిప్పుడు అలాంటి ఆస్కారమేమీ లేదు—బరువెత్తిపోతున్న గుండెలతో ఆసుపత్రి వేపునడవటం తప్ప, మరో గత్యంతరంలేదు.

ముగ్గురూ ఆసుపత్రికి చేరారు. మధ్యాహ్నాల్లో చాలా మంది కూర్చునివున్నారు. లోపల చికిత్సపొందుతున్న కొంత మంది రోగులు తమ బంధువులు తెచ్చిపెట్టినఅన్నాన్ని తింటున్నారు. ఒక స్త్రీ పిచ్చెత్తిన తన భర్తకు యింటి కొడవున్న పిల్లలను గురించి పేరుపేరు వరసనీ చెబుతోంది. మరొక పిచ్చి మనిషి భర్తను గట్టిగా కౌవిలించుకుని గగ్గోలుగా యేడుస్తోంది. నర్సులవంక చూపించి: 'ఈమాయముండలు—నాకు కట్టుకోడానికి మంచి చీరకానియ్యరు. పానిపోయిన కూడుతీసు కొచ్చి మోహానపారేస్తారు—తలకు రాచుకోవటానికి యింత కొబ్బెరి నూనె కూడా తగలెయ్యరు' అంటోంది.

అమృతబాయి నర్సుల నందర్నీ పరీక్షగా చూస్తోంది. ఆపిచ్చి దానివెంట వచ్చిన నర్సు చిరునవ్వు నవ్వి! 'ఈవేళనుంచీ నువ్వు యేమి కోవాలం టే ఆవన్నీ యిస్తానుగా—కొత్త అన్నం తిను మరి—మీయాయన చూడు, పాపం, నీకోసం యెలాటి మంచి మంచి కూరలన్నీ వండించుకొచ్చారో' అన్నది.

'ఇంకా మొహమన్నా కడుక్కోనేవంటే పాచి మొహంతో కూడుతినే దెట్టా?' అని విసుక్కుంది ఆ పిచ్చిది.

ఆ అమ్మాయి ముఖం పరిపక్వంగా వుండటం గమనించి, ఉదయానే ముఖం కడిగారనే విషయం అమృతబాయి గ్రహించింది. నర్సు రవ్వంతైనా కోపంతెచ్చుకోలేదు. పోయి కూజాతో నీళ్లు తీసుకొచ్చి దగ్గర కూర్చుని మళ్లీ మొఖంకడిగింది. తెల్లటి తుండుగుడ్డతో ముఖం తుడిచింది. ఆ నర్సు ఆ స్త్రీపట్ల చూపుతున్న మానవత్వాన్ని అవగతం చేసుకున్న తరవాత అమృతబాయికి గుండెలు కొంచెం బరువుతీరినట్టనిపించింది.

ఇంతలో డాక్టరు, నూట్రనూ, యిద్దరూ లోపలికివచ్చారు. మేజిస్ట్రేటు పర్మిట్‌ను వాళ్లకిచ్చి, మంగూను కాస్త జాగ్రత్తగా చూడవలసిందిగా అర్థించాడు అమృతబాయి కుమారుడు. 'ఒడ్డను గురించి మీరేమీ బెంగపెట్టుకోవలసిన పనిలేదు—ఇక్కడ మీ బిడ్డ అన్నివిధాలా సుఖంగా వుంటుంది' అన్నది మాట్రన్.

ఆ మాటవిని అమృతబాయి మెల్లిగా అందుకుంది: 'మరీ శుద్ధ ఆడవిమొద్దు తల్లీ! అందుకని యింత గాబరాపడుతున్నాను—యెవరన్నా దగ్గిర కూర్చుని నోట్లోపెడితే గాని తిండి తినటంకూడా చేతగాదు'—ఈ రెండు మాటలు పెనుల్చుకు నోటికి గుడ్డ అడ్డం పెట్టుకుని కళవళంగా యేడిచేసింది. నర్సులు ఆ వృద్ధురాల్ని దగ్గిరికి తీసి ఓదార్చారు: 'మరేం ఫరవాలేదు తల్లీ,!—నువ్వేమీ దిగులు పెట్టుకోకు- నేను దగ్గిరుండి అన్నం పెడతానుగా' అని హామీ యిచ్చింది వారిలో ఒక నర్సు.

'పెరటిదొడ్లోకి వెళ్లటంకూడా తెలియదు తల్లీ! పక్క తడుపుకున్న సంగతి కూడా తెలీదు. ఆ తడిగుడ్డల్లోఅలానే పడివుంటుంది. కాస్త రాత్రిళ్లు కనిపెట్టివుండండి తల్లీ'—

'రాత్రి అయిదారు తడవలు బల్లి అందర్నీ చూస్తాం పిన్నీ! ఇల్లాంటివన్నీ మాకు తెలీదూ'

'రాత్రిళ్లు దీపాలుంటే దానికి నిద్ర కూడా పట్టదు'

'అదీ ఒకవిధమైన జబ్బేలెండి పిన్నిగారూ'—దానికూడా మందు వేస్తాంగా'

'మనుషుల్ని కొట్టేరకం పిచ్చివాళ్లు కూడా వుంటారుకదోలు—పిల్లను చంపేస్తారేమో కాస్త కనిపెట్టి వుండండి తల్లీ!'

'అబ్బే! అలాంటివాళ్లందర్నీ వేరే ప్రత్యేక వార్డులో వుంచుతాంలెండి- ఒక్కొక్కరికి ఒక్కొక్కగది వేరు వేరుగా వుంటై'.

ఒకొక్క క్రొత్తరోగినే అప్పజెప్పుకుని ఆ బంధువులు సెలవదీసుకు జల్లిపోగానే—పలిదరవాజా తెరిచి లోగిని ఆసుపత్రిలోకి తీసుకువడతారు. ఆ తలుపు తెరుచుకున్నప్పుడల్లా అమృతబాయి లోపలికి పరీక్షగా చూస్తోంది. మురికిగుడ్డల తోనూ, దుబ్బుతలలతోనూ ఉన్న సలుసు రైదుగురు స్త్రీలు ఆవిడ కంటబడ్డారు. అందులో ఒకతె ఆవిడవంక ఒక వెర్రి చూపు చూసి గుండెలు బారుకొని బిగ్గరగా అరిచింది. ఆ దృశ్యాన్ని చూసి అమృతబాయి హడిలి పోయింది. 'లోపల యెలా వుంటుందో చూడనిస్తారా?—మా అమ్మాయిని ఏగదిలో వుంచుతారో చూస్తాను' అని అడిగింది.

"ఆసుపత్రి లోపలికి యెవళ్ళనీ రానివ్వరు"

మంగూ చుట్టూవున్న వాళ్లందర్నీ విచిత్రంగా చూస్తోంది. తల్లిని కౌవిలించుకుంది. తల్లి బిడ్డనెత్తిని తడుముకుంటున్నదే గాని నోట మాట పెగలేదు. రోజూ అన్నట్టు 'నాతల్లే!' అని దగ్గిరికి తీయలేక పోయింది. మనస్సు ఉండబట్టలేక ఆ హాలంతా దుఃఖంలో మునిగిపోయేలాగు పెద్ద పెట్టున బిగ్గరగా యేడిసేసింది. కొడుకు కూడా ఆవిడతో పాటు ఏడుస్తున్నాడు. అలాంటి దృశ్యాలను చూడటం, ఆనర్సులందరికీ రోజూ మామూలే అయినా, ఆ వృద్ధురాలు అలా బెంబేలు పడటం చూచి వాళ్లంతాకూడా చాలా యిబ్బందైనారు.

ఒక నర్సు తన చేతిలోవున్న జేబురుమాలును మంగూ ముందు ఇటూ అటూ ఊపి, 'ఈ జేబురుమాల నీకు కావాలా చెల్లీ!' అంది. మంగూ తల్లిని వదిలేసి ఆ జేబురుమాలు తీసుకోబోయింది. నర్సు మంగూకు జేబురుమాల ఇచ్చేసి, ఆప్యాయంగా కౌవలించుకొని బుజ్జగించుతూ! 'నువ్వు నా దగ్గిర వుంటావా చెల్లాయి?—నీకు తియ్యతియ్యటి మిఠాయిలు పెడతాను- ఇంకా అరదక్కటి రంగు రంగుల పరికిణ్ణీలుకొని పెడతాను' అంటోంది. మంగూ ఆనర్సువంక విస్తుపోయి చూస్తోంది, ఇదెముంచి సమయమని గమనించి 'రాపోదాం! మిఠాయి పెడతాను' అంటూ దగ్గిరికి వచ్చి మంగూ చెయ్యిబట్టుకుని లోపలికి నడిపించుకుపోయింది. ద్వారంమూసుకుపోయింది.

'మంగూ, మంగూ!' అంటూ అమృతబాయి బెంబేలుగా యేడిచింది. పాపం డాక్టర్ కు జాలివేసింది. 'మరేం గాబరాపడకు తల్లీ! ఈ నీకొడుకు యెలాంటివాడో నేనూఅలాంటివాణ్ణే. నీబిడ్డను ఆసుపత్రిలో దిగవిడిచి వెడుతున్నాననుకోకు. నీకొడుకుదగ్గిర దిగవిడిచి వెడుతున్నా ననుకో' అని అనునయించాడు.

మాట్రను చాలా వృద్ధురాలు. ఆవిడ ఆసుపత్రిలో చేరి చాలా రోజులైంది. భర్తచనిపోయిన దగ్గరనుంచీ నర్సుగా చేరి పనిచేస్తోంది. ఆవిడ అమృతబాయి దగ్గిరికొచ్చి దిగులుపడకు అక్కా, నేను చూసుకుంటానుగాదూ, మంగూకు యిన్నాళ్ళనుంచీ నువ్వొక్క దానివే తల్లివి, ఈరోజునుంచీ నేనూ మరో తల్లినను కో!

అమృతబాయి ఏడుపు దిగమింగుకుంది. 'పట్టినోరులేని మూగపశువుతల్లీ యింతవరకు ఒక్కరోజైనా నన్ను విడిచి వుండలేదు. కుసుమను మీరు ప్రజల్లో పడేశారనే ఆశతో నాబిడ్డను కూడా మీచేతుల్లో వెడుతున్నాను...' ఆపైని మాటాడలేక పోయింది.

'మంగూ కూడా త్వరలో దారికి వస్తుంది. నాదీ పూచీ' అన్నది మాట్రన్.

'దానితిండి అది తినలేదు—రాత్రి వేళ పాలుపోస్తేనేగాని తినలేదు. అంతగా పాలు లేకపోతే చారన్నా పోయించండి'.

'అలాగే నమ్మా'—

'పెరుగంటే దానికి బాగాయిష్టం. రోజూ లేకపోయినా, రోజువిడిచి రోజన్నా చిట్టెడు వేయించండి. అదనపుచార్జీయేమైనా అయితే ఇచ్చుకుంటాం. మంగూను యెవరన్నా కాస్త కనిపెట్టిచూస్తే వాళ్ళకి తృణమో, ఫలమో తోచింది ముట్టచెప్పుకుంటాం'.

తల్లీ, కొడుకూ యిద్దరూ ఆసుపత్రిలోనుంచి బయటికి వచ్చారు. ఇద్దరూ దుఃఖంలో మునిగిపోయి వుండటంచేత ఒకరితో ఒకరు మాట్లాడకుండా మౌనంగా నడుస్తున్నారు. జట్కా మాట్లాడుకుని రైలుస్టేషనుకు వచ్చేశారు.

నర్సులు మంచివాళ్ళేననీ, దయాదాక్షిణ్యాలు కలవాళ్ళేననీ అమృతబాయికి నమ్మకం కలిగింది. ఏమైనా తన్ను లోపలికివచ్చి చూడనివ్వకపోవటం దేనికి? ఈ మాట అనుకునేసరికి ఇంటాకు తెలుపుల సంగునుంచి కనుపించిన నలుగురు తెలుతెలల ఆడవాళ్లు ఆవిడకు జ్ఞాపకమొచ్చారు. తెలుపుజెనక మంగూకూడా తినకోసం రోదిస్తున్నట్టు అనిపించింది. దుఃఖాన్ని ఆపుకోలేక కన్నీరు విడిచింది. ఆ పెట్టెలో వున్న ఆడవాళ్ళు. 'ఎందుకు తల్లీ! అలా యేడుస్తున్నావ్—ఎవరేనా అయినవాళ్ళు పోయారా?' అని అడిగారు.

వాళ్ళు యింటికి చేరేసరికి చాలా పొద్దుపోయింది. వాళ్లు వస్తారని తెలిసి పొరుగింటి యిల్లాలు వంట చేసుకుని కనిపెట్టుకు కూర్చుంది. కాని ఇద్దరూ భోజనం చెయ్యలేమన్నారు. వాళ్లుదుఃఖంలో మునిగివున్న సంగతి అవగతం చేసుకుని, ఆయిల్లాలు ఎక్కువ వత్తిడి చెయ్యలేదు.

అమృతబాయి ఒకే వెర్రి దోరణిగా ఆలోచించుతోంది. 'మంగూ ఇప్పుడు యేవిఁ చేస్తోందో? చాలా చలిగా వుంటుంది. సరీగా దుప్పటి కప్పారో లేదో, పక్కతడుపుకుంటే యెవరు మారుస్తారు.'

'మంగూ! మంగూ! పక్క తడిపెయ్యకు—దుప్పటి తీసెయ్యకు' అని నిద్రలో కలవరిస్తోంది.

చిన్నప్పటినుంచీ మంగూను పక్కలో బెట్టుకు పడుకున్న అలవాటు; ఈ వేళ ఒంటరిగా పడుకోవడం చేతనన్నగాని నిద్రపట్టటంలేదు. బిడ్డ కూడా యీలానాకు మల్లే నేనిద్రపోకుండా ఒంటరిగా కూర్చునియేడుస్తోందేమో 'కన్న తల్లిని—బిడ్డను వదులుకోవాలనే ఈమాయరోగం నాకెందుకు పుట్టింది' అని వలవలా ఏడుస్తూ తల మంచం పట్టెకేసి దబదబా కొట్టుకుంది.

కొడుకుకూడా అదే గదిలో పడుకున్నాడు. అతనికీ నిద్రపట్టడంలేదు. మంగూ మీద అతనికి, తల్లికి వున్నంత మమకారం లేకపోయినా అతనికికూడా చాలా దుఃఖంగానేవుంది. తనకే అంత దుఃఖంగా వున్నప్పుడు తల్లికి ఎంతయిదిగానైనా వుండొచ్చునను కున్నాడు. తల్లి హృదయంలోవున్న బాధనూ, దుఃఖాన్నీ ఆనాడు మొదటిసారిగా అతను అర్థం చేసుకోగలిగాడు. 'తల్లి మనోవేదనను నేను తొలగించి తీరాలి-లేకపోతే జన్మవృథా. నేను చచ్చిపోయేదాకా మంగూను కనిపెట్టి వుంటాను. నా భార్య అందుకు అంగీకరించి సరిగా చూడకపోతే నేనే స్వయంగా దాన్ని చూసుకుంటాను.' ఈ నిశ్చయానికి వచ్చేసరికి అతని హృదయానికి యేదో బరువు దించుకున్నట్టు సేద తీరింది.

తల్లి యింకా యేడుస్తూ వున్నట్టయితే యీ మాటలు ఆవిడతో చెప్పి ఓదార్చేవాడే. కాని మెదలకుండా పడుకోవటంవల్ల నిద్రపోయిందనుకుని మెదలకుండా వూరుకున్నాడు. పరేప్రొద్దుగానే లేవగానే చెబుదామనుకున్నాడు. అతనుకూడా కొంచెం కన్ను మూశాడు.

తూరుపు తెలతెలవారుతోంది. ఆడవాళ్ళంతాలేచి చల్లా జల్రా చేసుకుంటున్నారు.

'అమ్మెబాబో! వాళ్లు నా మంగు తల్లినిచంపేశారు బాబోయ్!' అంటూ కేకలు వెడుతూ పక్కమీదినుంచి లేచింది.

కొడుకు అదిరిపోయి మంచంమీదినుంచి క్రిందికి దూకాడు. ఆ కేకలు విని ఇరుగుపొరుగు వాళ్లంతా యిల్లు చుట్టేశారు. అమృతబాయి ముఖం వంక చూసి వాళ్లంతా విభ్రాంతులైపోయారు-ఆ తల్లికికూడా పిచ్చెత్తి పోయింది.

[సూత్రిక రచన : గుజరాతీ]

ప్రకాష్‌పిక్చర్సువారి 'దీక్ష' చిత్రంలో శ్రీమతి జి. వరలక్ష్మి

బల్లారిలో 'పాతాళభైరవి' శతదినోత్సవం

బల్లారి, జూలై 9: తెలుగు చలనచిత్రం 'పాతాళభైరవి' శతదినోత్సవం నిన్న ప్రభాత్ హోటలులో జిల్లా కాంగ్రెసు సంఘఅధ్యక్షుడు శేషూరి సుబ్రహ్మణ్యంగారి అధిపత్యాన జరిగింది. కుమారి ఆర్. వి. పద్మావతి ధేనిగారు ఫిల్మునిర్మాతలు కవి, నటీనటులకు బహుమానాలు అందచేశారు. ఎన్. టి. రామారావు, శేలంగిగార్లు తనురీతిని కృతజ్ఞతలు వెల్లడించారు.

సినిమా

వెల్లింగ్టన్	'బహూరాణి'	(హిందీ)
అశోక్, రాజకుమారి	'దీదార్'	,,
చిత్ర, బ్రాడ్‌వే	'నగీనా'	,,
సెలెక్ట్	'బాబుల్'	
స్టార్	'అందాజ్'	,,
జనతా (పల్లావరం)	'సంహారం'	తెలుగు
శ్రీకృష్ణ, కాపిటల్, సయాని	'పాతాళభైరవి'	(తమిళం)
పారగన్, ప్రభాత్, లక్ష్మి	'దేవకి'	,,
సరస్వతి	'సౌదామిని'	,,
క్రౌన్	'వేలైకారి'	,,
కినిమా సెంట్రల్	'వల్లతంబి'	
సన్	'ఒకరాత్రి'	,,
కపాలి	'చంద్రలేఖ'	,,
గెయిటీ	'పిచ్చైకారి'	,,
మహారాణి	'మర్మయోగి'	,,

Minerva: On an Island with you
Midland: Dallas
New Globe: Cinderella
New Elphinstone: The Paradine Case
Roxy: The Kid from Texas
Sagar: Flash Gordon

విజయకమర్షియల్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు:— విజయవాడ

బ్రాంచీలు:- విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి ఏలూరు, కొవ్వూరు, తణుకు, చీరాల.

సీజనుడిపాజిట్లు

8 మాసములనుంచి 9 మాసములవరకు వీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొ॥ వడ్డీ యివ్వబడును. సదరు డిపాజిట్లు ది 31-10-1951 తారీఖు దాటకుండా వుండవలెను. రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును.

మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

త్వరలో తయారు కానున్నది!

నాగరికతపేరిట సంఘంలో విచ్చలవిడిగా జీవిత హద్దుల్ని దాటి జీవితాన్ని నాశనం చేసుకొన్న యువతి కథ!

భర్తే దైవం అని భావించి కష్టపరంపరల్లో కాపురం చేస్తూ చివరికి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఒక అమాయిక స్త్రీ జీవిత గాథ!

యీ వ్యత్యాసాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రిస్తూంది

కాపురం

(తెలుగు సాంఘిక చిత్రం)

నటీనటవర్గం: నారాయణరావు - కృష్ణకుమారి - సూర్యశ్రీ - మేడూరి

యింకా మీ అభిమాన తారలు

పర్యవేక్షణ: భగవాన్

స్టుడియో: జాగ్రతి - బొంబాయి

ఆంధ్ర, రాయలసీమలకు: రాధాక్రిష్ణ ఫిలింసు, రాజమండ్రి.

తదితర వివరాలకు: జాగ్రతి పిక్చర్సు, మెయిన్‌రోడ్డు, దాదరు, బొంబాయి - 14.

... కావలిసింది చిక్కింది

ఫిలిప్స్

న్యూ డ్రై బేటరీ రిసీవర్ (బిసిఏ 299 బి)

ఫిలిప్స్ ఎలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లి., 2, హైదామ్ రోడ్డు, కలకత్తా-20

ప్రమాదరక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడే ప్రమాదంవచ్చేదీ, ఏక్షణంఎలాఉండేదీ తెలియని ఈ రోజుల్లో

అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం

నౌకా * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు

మాతో సంప్రదించండి:

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,

"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"

ఎన్ ప్లనేడ్ — మద్రాసు.

Telephone: 4241. Telegrams: "UNIGEN"

బ్రాంచీలు:

బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు, విజయవాడ.